RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 23 | ఆదివారం 17 మే 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



### తైవాన్ కోసం చైనాతో

## యుద్ధం చేయలేం: ట్రంప్

పూర్తి 2లో

తైవాన్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యూటర్న్ తీసుకున్నారు. తైవాన్ స్వాతంత్ర్యం కోసం చైనాతో పోరాడడం కుదరదని తేల్చి చెప్పేశారు. ఇటీవల చైనా పర్యటన ముగించుకుని తిరిగి అమెరికా చేరుకున్న ట్రంప్ ఓ వార్తా సంస్థతో మాట్లాడారు. తైవాన్‌కు చైనా కేవలం 95 కిలో మీటర్ల దూరంలో ఉందని, అమెరికా 15 వేల కి.మీ. దూరంలో ఉందని వ్యాఖ్యానించారు .'ఉద్రిక్తతల విషయంలో చైనా, తైవాన్ సంయమనం పాటించాలి. తైవాన్‌కు అమెరికా చాలా దూరంలో ఉంది.

### కోట్లాది మంది భారతీయుల

# నమ్మకం నన్ను అలసిపోనివ్వదు

- దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు
- భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే
- సెమీకండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు
- భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నం
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



2లో

**భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు.** సెమీకండక్టర్ల అం శంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు.

### తెలంగాణలో జూన్ 25 నుంచి

## సర్ ప్రారంభం: సుదర్శన్ రెడ్డి



దేశ వ్యాప్తంగా సర్ ప్రక్రియ ప్రారంభమైందని.. తెలంగాణలో జూన్ 25 నుంచి ఈ ప్రక్రియ మొదలవుతుందని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్‌వో(దీూ)లు ప్రత్యేక సర్వే చేస్తారని అన్నారు. ప్రతి ఓటరుకూ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని.. ప్రతి ఇంటినీ కనీసం మూడు సార్లు బీఎల్‌వో సందర్శిస్తారని చెప్పారు. కొత్త ఓటర్ల వివరాలను ఫారం-6లో ప్రత్యేకంగా నమోదు చేస్తారన్నారు. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ అవకాశం ఉందని తెలిపారు. హెల్ప్‌లైన్ 1950తో పాటు సదుపాయం కల్పించినట్లు చెప్పారు.ఎన్యుమరేషన్ దశలో ఫారం తప్ప అదనపు పత్రాలు అవసరం లేదని సీఈవో తెలిపారు.

2



## కేటుగాళ్లతో జాగ్రత్త..

2

### సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ నేపథ్యంలో సజ్జనార్ హెచ్చరిక


### బండి సంజయ్‌ను

## బర్తరఫ్ చేయండి.. ప్రధానికి కవిత లేఖ



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కె. కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ప్రధాని మోదీకి ఒక లేఖ రాశారు.'

వార్త 2లో



## పాక్ తీరు మారకుంటే.. చరిత్రలో కలిసిపోతుంది

- దేశ భద్రత విషయంలో భారత్ ఎలాంటి రాజీకీ వెళ్లదు
- అవసరమైతే కఠిన చర్యలు తీసుకునేందుకు భారత సైన్యం సిద్ధం
- అందరిపై కఠిన చర్యలు తీసుకుంటుంది
- ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

2 లో..

## నీట్ పేపర్ లీకేజీ కేసులో మరో కీలక సూత్రధారి అరెస్ట్

**న్యూఢిల్లీ:**

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం దేశమంతా సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసులో మరో కీలక సూత్రధారి అరెస్టయ్యారు. ఢిల్లీలో విచారణ అనంతరం పుణెకు చెందిన బోటనీ టీచర్ మనీషా గురునాథ్ మందరేను సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఆమె నీట్-యుజి బయోలజీ పేపర్‌ను లీక్ చేసినట్లు దర్యాప్తు సంస్థ గుర్తించింది.



2

## క్రెడిట్ కార్డు ఇస్తామని మోసాలు.. సైబర్ నేరగాళ్ల అరెస్ట్

2

### మరోసారి పెట్రోల్ ధర పెంపు?

# రూ.10 వరకూ పెంచే ఛాన్స్..

దేశంలో మరోసారి పెట్రోల్, డీజిల్ ధరలు పెంచకతప్పదా? అంటే అవుననే అంటున్నారు ఆర్థికవేత్తలు. ఆయిల్ మార్కెటింగ్ సంస్థల నష్టాలను తగ్గించేందుకు ధరలను మరో రూ.10ల మేర పెంచాల్సి రావొచ్చని అంటున్నారు. ఈ మేరకు ఆర్థిక సేవల సంస్థ ఎమ్‌కే గ్లోబల్ ఒక నివేదికను విడుదల చేసింది.



# తైవాన్ కోసం చైనాతో యుద్ధం చేయలేం: ట్రంప్

తైవాన్ అన్వేషనేత్రం ప్రతినిధి

విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యూటర్న్ తీసుకున్నారు. తైవాన్ స్వాతంత్ర్యం కోసం చైనాతో పోరాడడం కుదరదని తేల్చి చెప్పేశారు. ఇటీవల చైనా పర్యటన ముగించుకుని తిరిగి అమెరికా చేరుకున్న ట్రంప్ ఓ వార్తా సంస్థతో మాట్లాడారు. తైవాన్‌కు చైనా కేవలం 95 కిలో మీటర్ల దూరంలో ఉందని, అమెరికా 15 వేల కి.మీ. దూరంలో ఉందని వ్యాఖ్యానించారు.'ఉద్రిక్తతల విషయంలో చైనా, తైవాన్ సంయమనం పాటించాలి. తైవాన్‌కు అమెరికా చాలా దూరంలో ఉంది. ఏదైనా జరిగితే మేం వేగంగా స్పందించడం కష్టమే. పైగా, చైనా చాలా శక్తిమంతమైన, పెద్ద దేశం. తైవాన్ కోసం చైనాతో యుద్ధం చేయాలనుకోవడం లేదు' అని ట్రంప్ తేల్చి చెప్పారు. అలాగే తైవాన్‌కు ఇవ్వాల్సిన 14 బిలియన్ డాలర్ల ఆయుధాల ప్యాకేజీపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని ట్రంప్ తెలిపారు (ఖా జష్ట్రఱఅఖ ఖుఱఅఖుఱఅ ఱంంబవ).తైవాన్‌ను తనలో పూర్తిగా విలీనం చేసుకోవాలని చైనా ఎప్పట్నుంచో ప్రయత్నిస్తోంది. ఆ ప్రయత్నాలను అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ట్రంప్ కూడా చైనా తీరుపై విమర్శలు గుప్పించారు. అయితే తాజా పర్యటన తర్వాత ట్రంప్ వైఖరిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. కాగా, అమెరికా-చైనా సంబంధాల్లో తైవాన్ అత్యంత కీలక అంశమని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తనతో అన్నారని ట్రంప్ వెల్లడించారు. 'మేము రాత్రంతా తైవాన్ గురించే మాట్లాడాం' అని తెలిపారు.

# పాక్ తీరు మారకుంటే.. చరిత్రలో కలిసిపోతుంది

### దేశ భద్రత విషయంలో భారత్ ఎలాంటి రాజీకీ వెళ్లదు
### అవసరమైతే కఠిన చర్యలు తీసుకునేందుకు భారత సైన్యం సిద్ధం
### ఉగ్రవాదులను, వారి మద్దతుదారులను
### భారత్ ఒకే విధంగా పరిగణిస్తుంది
### అందరిపై కఠిన చర్యలు తీసుకుంటుంది
### ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

ఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ భారత్‌పై దాడులు కొనసాగిస్తే ప్రపంచపటంలో పాకిస్థాన్ అస్తిత్వమే ప్రమాదంలో పడుతుందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరించారు. భౌగోళికంగా ఉండాలా లేక చరిత్రలో కలిసిపోవాలా అనేది పాకిస్థాన్ తేల్చుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. భారత్‌పై దాడులు చేసే ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం ఆపాలని ఆయన పాక్‌ను హెచ్చరించారు. దేశ భద్రత విషయంలో భారత్ ఎలాంటి రాజీకీ వెళ్లదని, అవసరమైతే కఠిన చర్యలు తీసుకునేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. ఉగ్రవాదులను, వారి మద్దతుదారులను భారత్ ఒకే విధంగా పరిగణిస్తుందని, అందరిపై కఠిన చర్యలు తీసుకుంటుందని పునరుద్ఘాటించారు. అలాగే గతేడాది పహల్గాం దాడికి ప్రతిస్పందనగా నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా ద్వివేది మాట్లాడారు.'పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాల ఉనికిని 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ప్రపంచానికి తెలియజేశాం. ఉగ్ర స్థావరాలకు సంబంధించిన ఆధారాలు అందజేశాం (రాజూవతీఖ్‌అశీఅ రాఱఅనశీశీతీ). పాకిస్థాన్ ఇప్పటికైనా తన తీరు మార్చుకోవాలి. ఆపరేషన్ సిందూర్ రెండో వెర్షన్ మరింత తీవ్ర స్థాయిలో ఉంటుంది. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ పౌరుల రక్షణ, శ్రేయస్సు విషయంలో రాజీ పడదు. తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే దీటుగా స్పందిస్తుంది' అని ద్వివేది తేల్చి చెప్పారు.

# తెలంగాణలో జూన్ 25 నుంచి సర్ ప్రారంభం: సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

దేశ వ్యాప్తంగా సర్ ప్రక్రియ ప్రారంభమైందని.. తెలంగాణలో జూన్ 25 నుంచి ఈ ప్రక్రియ మొదలవుతుందని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్‌వో(దీూ)లు ప్రత్యేక సర్వే చేస్తారని అన్నారు. ప్రతి ఓటరుకూ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని.. ప్రతి ఇంటినీ కనీసం మూడు సార్లు బీఎల్‌వో సందర్శిస్తారని చెప్పారు. కొత్త ఓటర్ల వివరాలను ఫారం-6లో ప్రత్యేకంగా నమోదు చేస్తారన్నారు. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ అవకాశం ఉందని తెలిపారు. హెల్ప్‌లైన్ 1950తో పాటు సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఎన్యుమరేషన్ దశలో ఫారం తప్ప అదనపు పత్రాలు అవసరం లేదని సీఈవో తెలిపారు. ఫారం ఇచ్చిన వారందరి పేర్లు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో చేర్చుతారని, ఫారం ఇవ్వని ఓటర్ల జాబితా బూత్ వారీగా ప్రదర్శిస్తారని తెలిపారు. డ్రాఫ్ట్ రోల్స్ తర్వాత అభ్యంతరాలను స్వీకరిస్తామని చెప్పారు. పుట్టిన తేదీ ఆధారంగా పత్రాల సమర్పణకు నిబంధనలు వర్తిస్తాయన్నారు. 1987 జూలై 1కు ముందు పుట్టిన వారికి ఒకే పత్రం సరిపోతుందని.. 1987 - 2004 మధ్య పుట్టిన వారికి తల్లిదండ్రుల వివరాలు కూడా తప్పనిసరి అని చెప్పారు. 2004 తర్వాత జన్మించిన వారికి తల్లిదండ్రుల పత్రాలు తప్పనిసరన్నారు.2002లో రాష్ట్రంలో చేశారని సీఈవో తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలన్నదే ఎస్ఐఆర్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో 3.45 కోట్ల ఓటర్లు, 35 వేల పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. పొలిటికల్ పార్టీలకు కూడా సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్యుమరేషన్ తర్వాత డ్రాఫ్ట్ విడుదల చేస్తామని.. అందులో చూసుకొని ఓటర్లు మార్పు, చేర్పులు చేసుకోవచ్చని సీఈవో సుందర్శన్ రెడ్డి వెల్లడించారు.

# కేటుగాళ్లతో జాగ్రత్త.. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ నేపథ్యంలో సజ్జనార్ హెచ్చరిక

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా మే 22న సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్ జరుగనుంది. ఉప్పల్ వేదికగా జరిగే చివరి మ్యాచ్ కావడంతో ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు అభిమానులు పెద్ద ఎత్తున ఆసక్తి చూపిస్తున్నారు. దీన్ని సైబర్ కేటుగాళు తమకు అనుకూలంగా మార్చుకొనే అవకాశం ఉందని సిపి సజ్జనార్ ఫ్యాన్స్‌ని హెచ్చరించారు. సోషల్‌మీడియా వేదికగా ఐపిఎల్ టికెట్ల బుకింగ్‌కు సంబంధించి అనేక ప్రకటనలు దర్శనమిస్తాయని సజ్జనార్ తెలిపారు. అధికారిక టికెటింగ్ భాగస్వామి అయిన 'డిస్ట్రిక్' యాప్‌ను పోలిన రంగులు, లోగోలతో ఉన్న నకిలీ యాప్‌లను సృష్టించి తక్కువ ధరకే టికెట్లు ఇస్తామంటూ ఊరిస్తున్నారు. ఫేక్ యాప్స్‌తో తస్మాత్ జాగ్రత్త. మ్యాచ్ చూడాలనే ఉత్సాహంతో సోషల్‌మీడియాలో వచ్చే అనధికార లింకులను నమ్మి మోసపోవద్దు. ఇలాంటి ఫేక్ యాప్స్, వెబ్‌సైట్లపై నిఘా ఉంచాం. ఎవరికైనా ఇలాంటి యాప్స్, వెబ్‌సైట్ల గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి" అని ఎక్స్‌లో సజ్జనార్ పోస్ట్ చేశారు.

# కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను అలసిపోనివ్వదు

### దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు
### భారత్‌లో ఒకప్పుడు కేవలం
### 4 యూనికార్న్ సంస్థలే
### సెమీకండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు
### భారత స్నేహానికి
### ది హేగ్ సజీవ చిహ్నం
### ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

ఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి






భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నా రు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పా రు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అం శంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఆర్‌ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపిస్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు. నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ మీతోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు మీతో ఉన్నాయి.

# బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి..ప్రధానికి కవిత లేఖ

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కె. కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ప్రధాని మోదీకి ఒక లేఖ రాశారు."కేంద్ర మంత్రివర్గ కూర్పుకు సంబంధించిన చట్టపరమైన నైతికత, ప్రజా విశ్వాసం వంటి కీలక అంశాలను మీ దృష్టికి తీసుకువచ్చేందుకే ఈ లేఖ రాస్తున్నాను" అని కవిత ప్రధానిని ఉద్దేశించి పేర్కొన్నారు. చట్టాన్ని అమలు చేసే యంత్రాంగాలపై అధికారం కలిగిన హోం శాఖ వంటి అత్యంత కీలకమైన శాఖలో బండి సంజయ్ కొనసాగడం వల్ల కేసు దర్యాప్తు ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, డిసెంబర్ 31, 2025న మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో ఘటన జరిగినట్లు ఆరోపణలున్నాయి. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం .... జూన్ 2025 నుంచి భగీరథ్, బాలికను గ్రూమింగ్ చేసి, మద్యం తాగించి లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. మొదట ఐపీసీ సెక్షన్లు 74, 75తో పాటు పోక్సో సెక్షన్లు 11/12 కింద కేసు నమోదై, తర్వాత బాలిక స్టేట్‌మెంట్ ఆధారంగా అగ్రవేటెడ్ పెనిట్రేటివ్ అసాల్ట్ (ూజూ సెక్షన్ 5(శ్రీ) తీ/ష 6) కింద అప్‌గ్రేడ్ చేశారు.

# మరోసారి పెట్రోల్ ధర పెంపు? రూ.10 వరకూ పెంచే ఛాన్స్..

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

దేశంలో మరోసారి పెట్రోల్, డీజిల్ ధరలు పెంచకతప్పదా? అంటే అవుననే అంటున్నారు ఆర్థికవేత్తలు. ఆయిల్ మార్కెటింగ్ సంస్థల నష్టాలను తగ్గించేందుకు ధరలను మరో రూ.10ల మేర పెంచాల్సి రావొచ్చని అంటున్నారు. ఈ మేరకు ఆర్థిక సేవల సంస్థ ఎమ్‌కే గ్లోబల్ ఒక నివేదికను విడుదల చేసింది.పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ఫలితంగా దేశీయంగా కూడా ధరలు పెంచకపోతే ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల నష్టాలు మరింత పెరుగుతాయని ఎమ్‌కే గ్లోబల్ సంస్థ పేర్కొంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను సగటున రూ.3 మేర పెంచింది. అంతకుముందే ప్రభుత్వం ఇంధనాలపై ఎక్సైజ్ డ్యూటీలో లీటరుకు రూ.10ల మేర కోత పెట్టింది. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల నష్టాలను సగానికైనా తగ్గించుకునేందుకు వచ్చే రెండు మూడు వారాల్లో ధరలను లీటరుకు రూ.10 చొప్పున పెంచే అవకాశం ఉందని అంచనా




వేసింది. ఒక్కసారిగా లేక విడతల వారీగా ఇంధన ధరలు రాబోయే రోజుల్లో పెరగవచ్చని తన నివేదికలో అంచనా వేసింది.అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ ముడి చమురు ధర 10 డాలర్ల మేర పెరిగితే దేశంలో ద్రవ్యోల్బణం 0.3 శాతం మేర పెరుగుతుందని కొందరు ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. కరెంట్ అకౌంట్ లోటు కూడా 0.3 శాతం మేర పెరుగుతుందని అంటున్నారు. ముడి చమురు ధరల్లో పెరుగుదల కారణంగా ఇప్పటికే జీడీపీ కుదింపునకు సంబంధించిన అంచనాలు కూడా వెలువడటం మొదలైందని చెబుతున్నారు. ఇక దేశీయంగా ఇంధన ధరలు 3 నుంచి 5 శాతం మేర పెరిగితే రిటైల్ ద్రవ్యోల్బణం 0.15-0.25 శాతం మధ్య పెరుగుతుందని కూడా నిపుణులు చెబుతున్నారు.

# క్రెడిట్ కార్డు ఇస్తామని మోసాలు.. సైబర్ నేరగాళ్ల అరెస్ట్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

క్రెడిట్ కార్డులు ఇప్పిస్తామంటూ అమాయకులను బురిడీ కొట్టించి, లక్షలాది రూపాయల వసూళ్లకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠాను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు పట్టుకున్నారు. దేశవ్యాప్తంగా పలువురిని మోసం చేస్తూ తప్పించుకు తిరుగుతున్న ఈ ముఠా కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు.. చివరకు భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో అదుపులోకి తీసుకున్నా రు. ఈ దాడిలో ముఠాకు నాయకత్వం వహిస్తున్న ప్రధాన నిందితుడితో పాటు అతనికి సహకరిస్తున్న మరో ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. నిందితులు బ్యాంకు ప్రతినిధులమంటూ బాధితులకు ఫోన్లు చేసి, తక్కువ వడ్డీ రేట్లకు క్రెడిట్ కార్డులను మంజూరు చేయిస్తామని నమ్మించేవారు. వారి మాటలను నిజమని నమ్మి ప్రాసెసింగ్ ఫీజులు, ఇతర ఛార్జీల పేరిట బాధితులు పంపిన డబ్బును తమ ఖాతాల్లోకి మళ్లించుకున్నారు. ఆ తర్వాత ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకుని పరారయ్యేవారు. బాధితుల నుంచి అందిన ఫిర్యాదులతో రంగంలోకి దిగిన సైబరాబాద్ సైబర్ క్రైమ్ విభాగం.. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుల ఐపీ అడ్రస్‌లు, మొబైల్ లొకేషన్ల ఆధారంగా వారు బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకున్న ప్రత్యేక పోలీసు బృందం నిందితులను అరెస్ట్ చేసింది. ఈ ముఠా వెనుక ఇంకా ఎవరైనా సూత్రధారులు ఉన్నారా, అలాగే ఇప్పటివరకు వీరు ఎంతమందిని మోసం చేశారనే కోణంలో దర్యాప్తు సాగుతోందని సైబరాబాద్ పోలీసులు వెల్లడించారు.

# మంత్రుల జాబితా సిద్ధం చేస్తున్నాం, 18న ప్రమాణ స్వీకారం.. సతీశన్

తిరువనంతపురం:

కేరళంలో యూడీఎఫ్ ప్రభుత్వం కొలువు తీరేందుకు సిద్ధమవుతోంది. మంత్రివర్గం ఏర్పాటుపై భాగస్వామ్య పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని, ఈనెల 17వ తేదీ ఆదివారంనాడు మంత్రుల జాబితాను గవర్నర్‌కు అందజేస్తామని ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టనున్నట్టు వీడీ సతీశన్ తెలిపారు. మే 18న తనతో పాటు మంత్రులంతా ప్రమాణస్వీకారం చేస్తారని చెప్పారు.ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ (ఐయూఎంఎల్) నేతలతో శనివారంనాడు సమావేశానంతరం మీడియాతో సతీశన్ మాట్లాడుతూ, రాజకీయ ప్రత్యర్థులు ఎన్ని విమర్శలుచేసినా సెక్యులర్ విధానాన్ని కొనసాగించేందుకు తాము కట్టుబడి ఉన్నట్టు సతీశన్ చెప్పారు. 'కేరళంలో కొన్ని శక్తులు విద్వేష ప్రచారం సాగిస్తున్నాయి.కానీ ముస్లిం లీగ్, వారి నేత పనక్కాడ్ సైయిద్ సాదిఖ్ అలి బలమైన సెక్యులర్ విధానాలకు కట్టుబడి ఉన్నారు. యూడీఎఫ్ కూడా సెక్యులర్ విధానానికి కట్టుబడి ఉంది. ఈ విధానాన్ని కొనసాగిస్తాం' అని వివరించారు.ఎన్నికల ప్రచారంలో ఐయూఎంఎల్‌తో యూడీఎఫ్ పొత్తును బీజేపీ, సీపీఎం లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు చేశాయని, కానీ ప్రజలు ఆ ఆరోపణలను తిప్పికొట్టి 102 సీట్లలో తమను గెలిపించారని సతీశన్ చెప్పారు. కాగా, దీనికి ముందు కాంగ్రెస్ సీనియర్ నేత రమేష్ చెన్నితాల నివాసానికి వెళ్లి సతీశన్ కలుసుకున్నారు.



మంత్రివర్గం కూర్పు, శాఖలపై ఆయనతో చర్చించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న ఎల్?డీఎఫ్‌పై యూడీఎఫ్ విజయం సాధించింది. 140 స్థానాల్ల 102 సీట్లు గెలుచుకుంది. 2021 నుంచి విపక్ష నేతగా సతీశన్ వ్యవహరిస్తూ ఎల్‌డీఎఫ్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవడంతో ఆయనను సీఎం అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది.

# నల్లగొండ జిల్లాలో ముమ్మరంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు

జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతర కృషి



టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి

నల్లగొండ,అన్వేషనేత్రం,మే 16 :

నల్లగొండ జిల్లాలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాలు, నియోజకవర్గ కేంద్రాలు, జిల్లా కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పత్రికలతో పాటు ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా, చిన్న పత్రికల ఎడిటర్లు, రిపోర్టర్లు, ఫోటో జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో సభ్యత్వాన్ని పొందుతున్నారు. ఈ సందర్భంగా నల్లగొండలో శనివారం సాయంత్రం జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం, హెల్త్ కార్డులు వంటి సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుండి ప్రత్యేక రాష్ట్రం వరకు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ అందేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు అబ్బోజు మదనాచారి, పిట్టల రామకృష్ణ, దోటి శ్రీనివాస్, పొట్టు ముత్తు అశోక్, కట్టా సుధాకర్ (ఈనాడు), సూరారపు రాంప్రసాద్ (ప్రజా మార్గం), ఊరా రమేష్ (ప్రజాతంత్ర) తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగడ్డ గూడెంలో గొలుసు లాక్కెళ్లిన ఇద్దరు పట్టివేత

30 గ్రాముల బంగారు గొలుసు స్వాధీనం

డీఎస్పీ శివరాం రెడ్డి

నల్లగొండ,అన్వేషనేత్రం,మే 16 :

తిప్పర్తి మండలం ఎర్రగడ్డ గూడెం గ్రామంలో వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసును లాక్కెళ్లిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, చోరీకి గురైన బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం...ఈ నెల 11వ తేదీ మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఎర్రగడ్డ గూడెం గ్రామ కేంద్రంలోని మర్రిచెట్టు కింద కూర్చున్న చింతమల్ల సత్యమ్మ (70) అనే వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు గొలుసును ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు షైన్ మోటార్‌సైకిల్‌పై వచ్చి లాక్కెళ్లి పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక బృందం, తిప్పర్తి ఎస్సై వి.శంకర్ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో




దర్యాప్తు చేపట్టిన పోలీసులు, శుక్రవారం ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు నకిరేకల్––తిప్పర్తి రోడ్డుపై వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా షైన్ బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు వెంటాడి అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి చోరీకి గురైన సుమారు 30 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు.

**నిందితుల వివరాలు**

బాణాల హరిచంద్ర ప్రసాద్ (18), తండ్రి కోటయ్య, ట్రాక్టర్ డ్రైవర్, చీమలగడ్డ గ్రామం, నకిరేకల్ మండలంఓ మైనర్ బాలుడుఈ సందర్భంగా డీఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాల్లో నేరస్తుల సంచారం పెరిగే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఇలాంటి నేరాలను త్వరితగతిన ఛేదించేందుకు సహాయపడుతుందని తెలిపారు.కేసును ఛేదించిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ జితేందర్ రెడ్డి, తిప్పర్తి ఎస్సై వి.శంకర్, హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధన్ గిరి, నాగార్జున ప్రసాద్, పుష్పగిరి, వహీద్ పాషా, శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్స్ నరేష్, శివరాజ్, సాయి దస్తగిరి, రామ్ రెడ్డిలను డీఎస్పీ అభినందించారు

# ఈనెల 21 వ తేదీ నుండి జూన్ 1 వరకు సరస్వతీ నదీ అంత్య పుష్కరాలు

దాదాపు 40 లక్షల మంది హాజరవుతారని అంచనా

మొదటి రోజు శ్రీ జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి, రాష్ట్ర గవర్నర్ ల పుణ్య స్నానాలు

సచివాలయంలో ఏర్పాట్లను సమీక్షించిన మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు, సి.ఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్, మే 16:

ఈనెల 21 వ తేదీన కాళేశ్వరంలో ప్రారంభం కానున్న సరస్వతీ అంత్య పుష్కరాలకు దాదాపు 40 లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేసినందున, ఈ పుష్కరాలకు హాజరయ్యేవారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా విస్తృత ఏర్పాట్లను చేపడుతున్నట్లు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు లు తెలిపారు. సరస్వతీ అంత్య పుష్కరాల ఏర్పాట్లపై నేడు డా.బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామ చంద్రన్, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద్ రెడ్డి, ఐ.జి చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు, ఐ.టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మే 21 వ తేదీ ఉదయం 5.43 గంటలకు కంచి కామకోటి పీఠం స్వామి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ పుణ్య స్నానం ఆచరించి సరస్వతీ అంత్య పుష్కరాలను ప్రారంభిస్తారని వెల్లడించారు. ఈసారి దాదాపు 30 నుండి 40 లక్షల మంది ఈ అంత్య పుష్కరాలకు హాజరయ్యే అవకాశం ఉందని, వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రధానంగా కాళేశ్వరం ఆలయంలో దర్శనాలు, పుష్కర స్నానాలకు వచ్చే వివిధ పీఠాధిపతులకు తగు ఏర్పాట్లు, పుష్కర ఘాట్ ల వద్ద పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ఇటీవల విజయవంతంగా నిర్వహించిన మేడారం జాతర స్ఫూర్తితో సరస్వతి అంత్య పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ప్రతీ రోజూ ఒక ప్రముఖ పీఠం స్వామిజి ఈ పుష్కారాల్లో పాల్గొని పుణ్య స్నానం చేస్తారని, ఉదయం





హోమాల నిర్వహణ, సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ అంత్య పుష్కరాల అనుభవాలు రానున్న గోదావరి పుష్కరాలకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ, ఈ అంత్య పుష్కరాలకు విస్తృతమైన మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేసినందున పెద్ద సంఖ్యలో యాత్రికులు హాజరయ్యే అవకాశమున్నందున శానిటేషన్, ట్రాఫిక్, ప్రోటోకాల్, రవాణా, తాగునీటి సౌకర్యం తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, 2012 లో జరిగిన సరస్వతి పుష్కరాలకు కేవలం 2 లక్షల మంది మాత్రమే హాజరవగా, గత సంవత్సరం జరిగిన ఆది పుష్కరాలకు దాదాపు 40 లక్షల మంది హాజరయ్యారని వెల్లడించారు. ఈ అంత్య పుష్కరాలలో ప్రతి రోజు హోమాలు, ఘాట్ వద్ద హారతి, సాంస్కృతిక కార్యక్రమాలు, తెప్పోత్సవం నిర్వహణతో పాటు పెద్ద పిండ ప్రదానాలు జరుగుతాయని అన్నారు. మొదటి రోజు కంచి స్వామిజీతోపాటు రాష్ట్ర గవర్నర్ గారు కూడా పుణ్య స్నాలకు హాజరవుతారని అన్నారు. ఈసారి ప్రత్యేకంగా ఒక మ్యూజియం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంత రావు మాట్లాడుతూ, అతిథి గృహాలు, 100 గదుల చౌల్ట్రీ, ఘాట్ వద్ద టెంట్ హౌస్ ల ఏర్పాటు, ప్రముఖులకు ఆహ్వానాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ ఏర్పాటు, నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాట్లకు రెవెన్యూ శాఖ సమన్వయం చేపడుతోందని అన్నారు. రవాణా శాఖ తాత్కాలిక బస్ స్టేషన్లు ఏర్పాటు చేయడం, షటిల్ బస్సులు నడపడం, రవాణా సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టిందన్నారు. తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణ, ఘన వ్యర్థాల తొలగింపు వంటి ఏర్పాట్లు గ్రామీణ నీటి సరఫరా శాఖ చేస్తుందని అన్నారు. అలాగే, వైద్య ఆరోగ్య శాఖ 12 రోజుల పాటు వైద్య శిబిరాలు, అంబులెన్సులు, మందులు, అత్యవసర బృందాలను ఏర్పాటు చేస్తుందని, పోలీసు శాఖ తగిన పార్కింగ్ ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాల గుర్తింపు, రూట్ మ్యాపులు, లేఅవుట్ తయారీ, వాచ్ టవర్లు, సీసీటీవీ పర్యవేక్షణ, వాకీటాకీలు, మొబైల్ కనెక్టివిటీ, సూచిక బోర్డులు, భద్రతా ఏర్పాట్లు చేపట్టిందని పేర్కొన్నారు.

ఈసమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామ చంద్రన్, జెన్ కో ఎండి హరీష్, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి, భూపాల పల్లి ఎస్. పి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియా అవార్డ్స్--2025" కార్యక్రమం

హైదరాబాద్ నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో శనివారం "నసీమ్ ఆరిఫీ ఉర్దూ మీడియా అవార్డ్స్--2025" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. జజు× ఫౌండేషన్ ఆధ్వర్యంలో, తెలంగాణ మీడియా అకాడమీ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఉర్దూ భాష, సాహిత్యం మరియు జర్నలిజం అభివృద్ధికి విశేష కృషి చేసిన ప్రముఖ ఉర్దూ జర్నలిస్టు స్వర్గీయ నసీమ్ ఆరిఫీ సేవలను స్మరించుకుంటూ ఈ అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ విదేశాంగ శాఖ కార్యదర్శి, సీనియర్ దౌత్యవేత్త డాక్టర్ ఆసఫ్ సయీద్ హాజరై ప్రసంగించారు. ఉర్దూ మీడియా సమాజంలో నసీమ్ ఆరిఫీ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు. యువ





జర్నలిస్టులు నిబద్ధతతో, సామాజిక బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా నసీమ్ ఆరిఫీ పై అకాడమీ ముద్రించిన చిరు పుస్తకాన్ని మొనొగ్రఫ్ ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమానికి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా అకాడమీ ఏర్పాటు గూర్చి వివరిస్తూ 1996 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో అకాడమీ స్థాపించినప్పుడు తొలి చైర్మన్ గా భాద్యతలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టుల జీవిత చరిత్రలు, అనుభవాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు 12 మోనోగ్రాఫ్‌లను విడుదల చేసినట్లు తెలిపారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో పుస్తకాలు చదివేందుకు సమయం దొరకని పరిస్థితుల్లో, ఈ మోనోగ్రాఫ్‌లు జర్నలిజం రంగ రంగంలో లబ్ధ ప్రతిష్టుల గురుంచి తెలుసుకునే అవకాశం కల్పించాంమని తెలిపారు. కార్యక్రమాన్ని జజు× ఫౌండేషన్ వ్యవస్థాపకులు సయ్యద్ బషారత్ అలీ నిర్వహించారు. అవార్డుల ప్రాముఖ్యతపై మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (పీూచీఖఖ) మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం విభాగం డీన్ మరియు హెచ్‌ఓడీ ప్రొఫెసర్ ఎహ్తేశామ్ అహ్మద్ ఖాన్ ప్రత్యేకంగా ప్రసంగించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు అమీర్ ఉల్లా ఖాన్ కూడా కార్యక్రమంలో పాల్గొని ఉర్దూ మీడియా అభివృద్ధిపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన ప్రముఖ ఢిల్లీ వాస్తవ్యులు మాసూమా మురాదాబాద్ గారికి జీవిత సాఫల్య పురస్కారం మరియు యామీన్‌అన్సారీ, హైదరాబాద్ వాస్తవ్యులు మహమ్మద్ అలీమొహియుద్దీన్ మరియు ఎం.డ్. ఫజుల్ బైగ్ మరియు రోహిణి సింగ్ కు నసీమ్ అరిఫీ ఉర్దూ మీడియా అవార్డ్స్–2025 ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ సెక్రటరీ నాగులపల్లి వెంకటేశ్వర రావు, సీనియర్ జర్నలిస్టు మాజిద్, పలువురు సీనియర్ జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు, సాహితీవేత్తలు మరియు ఉర్దూ భాషాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ నేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# నేల విడిచి సేద్యం!



భారతదేశం ఆత్మ గ్రామాల్లో ఉందని, ఆ గ్రామాలకు వెన్నెముక వ్యవసాయమని మనం దశాబ్దాలుగా వల్లెవేస్తున్నాం. రైతే రాజు అన్న నినాదం గోడలమీద అక్షరాలకే పరిమితమైంది తప్ప, క్షేత్రస్థాయిలో రైతు పరిస్థితి నేటికీ అగమ్యగోచరంగానే ఉంది. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ రంగం ఒక లాభసాటి పరిశ్రమగా మారుతూ.. అత్యాధునిక సాంకేతికతతో అద్భుతాలు సృష్టిస్తుంటే, మన దేశంలో మాత్రం సాగు ఇంకా జూదంలాగే మిగిలిపోయింది. సారవంతమైన నేలలు, సమృద్ధిగా నీటి వనరులు, ఆరుగాలం కష్టపడే రైతాంగం ఉన్నప్పటికీ.. సరైన దిశానిర్దేశం, ఆధునీకరణ లేకపోవడంవల్ల మన వ్యవసాయం 'నేల విడిచి సాము' చేస్తున్న చందంగా తయారైంది. ప్రపంచ మార్కెట్‌లో ఇతర దేశాలు తమ వ్యవసాయ ఉత్పత్తులతో సత్తా చాటుతున్న వేళ, మనం మాత్రం ఇంకా సాంప్రదాయ పద్ధతులకే పరిమితం కావడం ఆందోళన కలిగించే విషయం. ఆధునీకరణ, యాంత్రీకరణ అనేవి నేడు సౌకర్యాలు కాదు, అత్యంత ఆవశ్యకత. ఇజ్రాయెల్ వంటి చిన్న దేశాలు నీటి ఎద్దడి ఉన్నా, ఎడారి నేలల్లో కూడా సాంకేతికతతో సిరులు పండిస్తున్నాయి.

సెన్సార్ల వాడకంతో ఆ దేశాలు తక్కువ ఖర్చుతో గరిష్ట దిగుబడిని సాధిస్తున్నాయి. కానీ మన రాష్ట్రంలో పరిస్థితి భిన్నంగా ఉంది. ట్రాక్టర్ల వాడకం పెరిగినంత మాత్రాన అది యాంత్రీకరణ అనిపించుకోదు. విత్తనం నాటిన దగ్గర నుండి పంట కోత కోసి, మార్కెట్‌కు తరలించే వరకు ప్రతి దశలోనూ యంత్రాల వినియోగం పెరగాలి. సంప్రదాయ శ్రమశక్తిపైనే ఆధారపడటం వల్ల సాగు ఖర్చు పెరిగి, చివరకు రైతు చేతిలో చిల్లిగవ్వ కూడా మిగలడం లేదు. ప్రపంచవ్యాప్తంగా అగ్రి-టెక్ విప్లవం కొనసాగుతున్నా, మన రైతులు ఇంకా సంప్రదాయ విత్తనాలు, పాత పద్ధతులకే పరిమితం కావడం వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ పడలేకపోతున్నాం. మరో ప్రధాన సమస్య నేల ఆరోగ్యం. ఏ పంటకు ఏ నేల అనుకూలమో, ఏ పోషకాలు తక్కువగా ఉన్నాయో తెలుసుకోకుండానే ఎరువులు వేయడం గుడ్డిలోమెల్ల చందంగా మారింది. రైతులకు నామమాత్రపు సూచనలు మాత్రమే అందుతున్నాయి. దీనికి తోడు, అధిక దిగుబడి పేరుతో వాణిజ్య సంస్థల ప్రలోభాలకులోనై రైతులు విచక్షణారహితంగా క్రిమిసంహారకాలను, రసాయనిక ఎరువులను వాడుతున్నారు. ఇది కేవలం నేల తల్లిని నిర్జీవం చేయడమే కాకుండా, పండిన ఆహారాన్ని విషతుల్యం చేస్తోంది. ఈ రసాయన అవశేషాల వల్ల ప్రజలు కేన్సర్ వంటి భయంకరమైన వ్యాధుల బారినపడుతున్నారు. ఒకప్పుడు సహజ సిద్ధమైన పోషకాలతో విరాజిల్లిన మన నేలలు నేడు రసాయనిక ఎరువుల మీద ఆధారపడితే తప్ప మొలకరాని స్థితికి చేరుకోవడం ఒక సామాజిక విపత్తు. ఆర్థిక కోణంలో చూస్తే, రైతు సంకెళ్లు ఇంకా తెంచుకోలేదు. వ్యవసాయ రుణాలు నేటికీ పారదర్శకంగా సామాన్య రైతుకు అందడం లేదు. బ్యాంకుల నిబంధనలు, అధికార యంత్రాంగం చుట్టూ తిరగలేక సగటు రైతు ఇంకా గ్రామీణ వడ్డీ వ్యాపారుల దగ్గరే అప్పులు చేస్తున్నాడు. వాణిజ్య పంటలు పండించాలంటే భారీ పెట్టుబడి అవసరం. కానీ ఆ పెట్టుబడి భద్రత లేని స్థితిలో రైతు సాహసం చేయలేకపోతున్నాడు. పంట చేతికొచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యాలు లేదా మార్కెట్ మాయాజాలం వల్ల గిట్టుబాటు ధర లభించక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడు. ఏటా వింటున్న రైతు ఆత్మహత్యల వార్తలు మన అభివృద్ధి నమూనాపై మచ్చలా మిగిలిపోతున్నాయి. పండిన పంటకు ధర నిర్ణయించే అధికారం రైతుకు లేకపోవడం, దళారుల ప్రమేయం అధికంగా ఉండటం వల్ల శ్రమ ఒకరిది.. సంపాదన మరొకరిది అన్నట్లుగా సాగు రంగం తయారైంది. కొన్ని దశాబ్దాలుగా ప్రభుత్వాలు కేవలం నగదు బదిలీ పథకాలతోనో, ఓట్ల రాజకీయం కోసం రుణమాఫీలతోనో బాధ్యత తీరిపోయిందని భావిస్తున్నాయి. ఇవి తాత్కాలిక ఉపశమనం మాత్రమే ఇస్తాయి కానీ, వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుండి గట్టెక్కించలేవు. వ్యవసాయ రంగంలో ఒక 'గుణాత్మక మార్పు' రావాలి. అది కేవలం సబ్సిడీల రూపంలో కాకుండా, మౌలిక సదుపాయాల కల్పన రూపంలో ఉండాలి. ప్రతి గ్రామంలో కోల్డ్ స్టోరేజీలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలి. అప్పుడే రైతు తన పంటను భద్రపరుచుకుని, ధర ఉన్నప్పుడు అమ్ముకోగలడు. మన దేశం 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పుడు, ఆ ప్రయాణంలో వ్యవసాయాన్ని విస్మరించడం అసాధ్యం. రైతు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే దేశీయ మార్కెట్‌లో కొనుగోలు శక్తి పెరుగుతుంది. సాగును కేవలం జీవనోపాధిగా కాకుండా ఒక గౌరవప్రదమైన వృత్తిగా మార్చాలి. నేల తల్లిని రక్షించుకుంటూ, సాంకేతికతను జోడించి సాగు చేస్తేనే భారతదేశం ప్రపంచానికే అన్నపూర్ణగా నిలుస్తుంది. ఆ దిశగా అడుగులు వేయడం ఇప్పుడు మనముందున్న చారిత్రక అవసరం.

## మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

**వాషింగ్టన్ :**

ప్రముఖ ఇ - కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం



పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వందరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

## రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం

**న్యూఢిల్లీ:**

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ-పేపర్ చందా ఈ-పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ నేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ప్రభుత్వ రంగ బ్యాంకులు భేష్..

ఎంఎస్ఎంఇలకు మద్దతును పెంచాయి

రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు

ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస

**న్యూఢిల్లీ :**

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.



# ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి మరియు ప్రత్యేకంగా నాచారం డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా కంకణబద్ధులై పనిచేస్తున్న నాయకత్వం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గౌరవనీయులు శ్రీ మందముల పరమేశ్వర్ గారి నాయకత్వంలో నాచారం డివిజన్ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుండటం ప్రజల్లో



కొత్త ఆశలను నింపుతోంది. గత పది సంవత్సరాలుగా సరైన అభివృద్ధికి నోచుకోని నాచారం ప్రాంతం ఈరోజు అనువణువూ అభివృద్ధి దిశగా ముందుకు సాగడం నిజంగా గర్వకారణమని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రోడ్లు, డ్రైనేజీలు, ప్రజా సౌకర్యాలు, కాలనీల అభివృద్ధి వంటి అంశాల్లో వేగంగా మార్పులు కనిపిస్తున్నాయని ప్రజలు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు ప్రియతమ నాయకులు గౌరవనీయులు శ్రీ ఏ రేవంత్ రెడ్డి గారి నాయకత్వాన్ని, కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను ప్రజలు స్వాగతిస్తున్నారని హెచ్ ఆర్ మోహన్ తెలిపారు. ప్రజలకు చేరువై సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వల్లే ఈ మార్పు సాధ్యమైందని పేర్కొన్నారు. “నాచారం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రతి కాలనీకి అభివృద్ధిని తీసుకువస్తున్నాం” అని హెచ్ ఆర్ మోహన్, అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అన్నారు.





పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలోనే బీజం పడింది, కానీ తరువాత దీ=ూ ప్రభుత్వం ప్రాజెక్టు రూపకల్పనలో మార్పులు చేసి ఆలస్యం చేసింది. 2015లో ప్రాజెక్ట్ ప్రారంభించి మూడు ఏళ్లలో పూర్తి చేస్తామని చెప్పినా, ఖూ= ను మాత్రం 2022లోనే సమర్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు వేగంగా అనుమతులు తెచ్చిన ప్రభుత్వం, పాలమూరు ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది. 90% పూర్తి చేశామని బీఆర్ఎస్ నాయకులు చెప్పడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమే.

శ్రీ జి. మధుసూదన్ రెడ్డిగారు ,
ఎమ్మెల్యే, దేవరకద్ర.



కాజీపేట పట్టణ పోలీస్ స్టేషను కు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన శ్యాంసుందర్ సిఐ గారిని దళిత రత్న అవార్డు గ్రహీతలు అరూరి సాంబయ్య బొడ్డు దేవయ్య మేకల మల్లికార్జున్ అడ్వకేట్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది కాజీపేట పోలీస్ స్టేషన్లో సిఐ గారిని శాలువాతో సన్మానించినారు కాజీపేటలో పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు ప్రతి వాడలో సీసీ కెమెరాల్లో పెట్టుకోవాలని మరియు ఒంటినిండా బంగారం పెట్టుకోవద్దని సిఐ గారు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో గాజుల విజయ్ రామగిరి శ్రీనివాస్ కాదా శ్రీ లక్ష్మణ్ ఓ నపాక అనిల్ నాద్దునూరి నాగేశబాబు తదితరులు పాల్గొన్నారు







హైదరాబాద్‌లోని జేఆర్సీ కన్వెన్షన్‌లో నిర్వహించిన ప్రముఖ మీడియా సంస్థ ఔఖఎ2చీవఒం ఆధ్వర్యంలోని “జశీఅఎశ్రీఖజవ 2026 -- ఎవశ్రీఖఅస్త్రుఖఖ ూ ణవఝఎవ ఖీతీశీఎ చీశీష” కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు. తెలంగాణ భవిష్యత్ అభివృద్ధి, సామాజిక మార్పులు, రాజకీయ పరిస్థితులు తదితర అంశాలపై నిర్వహించిన ఈ సదస్సులో పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, మేధావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు పాల్గొని కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు.

# మానవ అక్రమ రవాణాను అడ్డుకోవడం మనందరి బాధ్యత;

## దోపిడీ రహిత సమాజాన్ని నిర్మించుకోవాలి;

## బాధితుల పట్ల సమాజపు వివక్షను తగ్గించాలి --- సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్

నారాయణపేట: రెవిన్యూ డివిజనల్ ఆఫీస్ ఆవరణలో జిల్లా లీగల్ సర్వీస్స్ అథారిటీ మరియు తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ సంస్థల ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అధ్యక్షతన మానవ అక్రమ రవాణా మరియు వాణిజ్య లైంగిక దోపిడీ పై న్యాయ విజ్ఞాన సదస్సు ఆహ్వానించబడింది.సదస్సులో మాట్లాడుతూ జడ్జి వింధ్య నాయక్ అన్నారు --- అమాయక మహిళలు, పిల్లలు రత్తూగ్రస్తులై మాయమాటలు చెప్పి మంచి భవిష్యత్తు, ఉద్యోగం వంటి వాగ్దానాలతో చీకటి ప్రపంచానికి తీసుకెళ్లబడుతుంటారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు, ముఖ్యంగా యువత ఈ మోసపూరిత వ్యాపారం గురించి అవగాహన పొందాలి. బాధితులకు వైద్య, మానసిక సాయం, శిక్షణా అవకాశాలు కల్పించి సామాజిక భాగస్వామ్యంగా చేర్చాలి. మానవ అక్రమ రవాణా ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నేరపూరిత వ్యాపారంగా ఉంది; ప్రధానంగా మహిళలు, పిల్లలు లక్షల సంఖ్యలో ప్రభావితం అవుతున్నారు.అక్రమ రవాణాదారులు బాధితులను నియంత్రించడానికి హింస, బెదిరింపు, రుణ బానిసత్వం, గుర్తింపు పత్రాల స్వాధీనం వంటి పద్ధతులు వినియోగిస్తారు. ప్రాణాలతో బయటపడిన వారిని నేరపాలుగా కాదు, తీవ్రమైన నేరానికి బాధితులుగా చూడాలి. చట్ట అమలు మరియు సామాజిక స్పందనలు బాధితుల్ని పునఃబాధితులుగా మారించే విధంగా ఉండకూడదు; కలంక బాధ్యత తొలగించి సమగ్ర పునరావాసం అనివార్యమని ఆయన చెప్పారు.సదస్సులో సూచించిన పునరావాస చర్యల్లో సురక్షిత గృహవసతి, వైద్య-మానసిక ఆరోగ్య సేవలు, న్యాయ సాయం, పైగా పునః అక్రమ రవాణా నిరోధకంగా ఉపయోగపడే జీవితోపాధి ప్రత్యామ్నాయాలు ఉంటాయని చెప్పారు. యుక్త వయస్సు రాకముందే బాల్య వివాహాలను పూర్తిగా నివారించాలని, సరైన విద్య, నైపుణ్యాల



ప్రభావమే భవిష్యత్ ఉద్యోగ అవకాశాల కోల్పోవడానికి దారి తీస్తుందని తెలిపారు. బాల్య వివాహాలకు పూర్తి అడ్డుకట్ట వేయాల్సిందిగా, బాల్య కార్మిక వ్యవస్థను రూపుమాపాలని అన్నారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఆర్థికంగా అభావంతో బాధితులు ఉచిత న్యాయ సహాయం పొందాలి; పేదవారికి 15100 నంబరుకు కాల్ చేసి సాయం పొందవచ్చని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె. లక్ష్మి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఎల్. రమేష్ (ఆర్.డి.ఓ), శంకర్ నాయక్ (ప్రాజెక్ట్ డైరెక్టర్), తిరుపతయ్య (డి.సి.పీ.యూ), క్రాంతి రేఖ (సఖి సెంటర్ కో --- ఆర్డినేటర్), నర్సిములు (డిస్ట్రిక్ట్ కో --- ఆర్డినేటర్), డాక్టర్ జాం రాజ్ (ఎం.ఓ, యూపీహెచ్), ఏ. వెంకటేశ్వర్లు (ఎస్.ఐ), అశోక్ కుమార్ (డీఎంహెచ్ఓ), విజయ కుమార్, నందు నామాజీ (సీనియర్ అడ్వకేట్), క్రాంతి (పనెల్ అడ్వకేట్), పీ.ఎల్. విస్, ఆశ కార్యకర్తలు మరియు వివిధ మహిళా సంఘాలు.




# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

కొనుగోలు కేంద్రాల ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు బదిలీ చేయాలి ;





నారాయణపేట ,శనివారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక దామర గిద్ద మండలం బాపన్ పల్లి ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ నిల్వ ఉన్న ధాన్య బస్తాల పరిస్థితిని పరిశీలిస్తూ, కలెక్టర్ వెంటనే ఆ బస్తాలను లారీల్లో లోడ్ చేసి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. తనిఖీ సమయంలో ఆమె కేంద్రంలో ఇప్పటివరకు ఎంతమంది రైతుల నుంచి ఎన్ని బస్తాల వరి కొనుగోలు చేసినట్లు నమోదు అయ్యిందో, అదే గానే ఎంతమంది రైతులకు ధ్యానం (పేమెంట్) డబ్బులు వారి ఖాతాల్లో జమ అయ్యాయో ఆ సంబందించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ఔపచారికుల్ని వివరాలు సమర్పించమని, నిల్వ నిర్వహణలో ఏ విధమైన లోపాలు ఉంటే వెంటనే దిద్దుబాటు చేయించాలని అన్నారు.

# అర్చక పోస్టుల భర్తీలో అవకతవకలు...!

## సీనియర్ ఉప ప్రధానార్చకుడి పైరవీలపై ఆరోపణలు.

## వంశపారంపర్య అర్చకులకే ఉద్యోగాలు ఇవ్వాలని ఒత్తిడి.

## ఎంపిక ప్రక్రియపై అభ్యర్థుల్లో అనుమానాలు.

మే16,జగిత్యాల జిల్లా,( అన్వేషణ నేత్రం )

తెలంగాణలోనే జగిత్యాల జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం కొండగట్టులో అర్చక ఉద్యోగాల భర్తీ వ్యవహారం వివాదాస్పదంగా మారింది.దేవాదాయ శాఖ విడుదల చేసిన అర్చక పోస్టుల నోటిఫికేషన్ నేపథ్యంలో నియామక ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొండగట్టు దేవాలయంలో నాలుగు అర్చక పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కాగా, మొత్తం తొమ్మిది మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. అయితే వంశపారంపర్యంగా అర్చక వృత్తిలో ఉన్న వారికి మాత్రమే ఉద్యోగాలు ఇవ్వాలని ఒక ఉప ప్రధానార్చకుడు తీవ్రంగా పైరవీలు




చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో తన కుమారుడితో పాటు మరో ప్రధాన అర్చకుని కుమారుడు, ఇంకొక ఉప ప్రధానార్చకుని కుమారుడికి ఉద్యోగాలు వచ్చేలా లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రభావం చూపిస్తున్నారని అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. ఇతర అర్హత కలిగిన అభ్యర్థులను పక్కన పెట్టి కొంతమందికే అవకాశాలు కల్పించే ప్రయత్నం జరుగుతోందని అంటున్నారు.ఇటీవల నిర్వహించిన కొండగట్టు జయంతి ఉత్సవాల్లో కూడా అదే ఉప ప్రధానార్చకుడు ప్రత్యేకంగా వ్యవహరించినట్లు చర్చ జరుగుతోంది.ప్రధాన అర్చకులు,ఇతర ఉప ప్రధానార్చకులు లేకుండానే తానే ముందుండి మంత్రులు, కేంద్ర మంత్రి,ఎమ్మెల్యేలకు స్వాగతం పలికారని భక్తులు చెబుతున్నారు.దీంతో ఇప్పటికే ఉద్యోగాల ఎంపిక ముందే ఖరారైందన్న అనుమానాలు అభ్యర్థుల్లో వ్యక్తమవుతున్నాయి. పైరవీలు చేసిన వారికి మాత్రమే పోస్టులు వస్తాయనే ప్రచారం దేవాలయ వర్గాల్లో జోరుగా సాగుతోంది.ఇలాంటి ఆరోపణల నేపథ్యంలో దేవాదాయ శాఖ పారదర్శకంగా విచారణ జరిపి, అర్హత మరియు నిబంధనల ఆధారంగానే నియామకాలు చేపట్టాలని అభ్యర్థులు,భక్తులు కోరుతున్నారు.

# రైతులకు అండగా ఎమ్మెల్యే వీరేశంగారు : ధాన్యం కేంద్రాల ఆకస్మిక తనిఖీ

## కురుమర్తిలో మరో ధాన్యం నిల్వ కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్







కేతేపల్లి మండలం చీకటిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, తూకం విధానం తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం కట్టంగూర్ మండలం కురుమర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన మరో ధాన్యం నిల్వ కేంద్రాన్ని ఎమ్మెల్యే గారు ప్రారంభించారు.

**ఎమ్మెల్యే గారి ఆదేశాలు:**

"చివరి గింజ వరకు కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి. తేమ, తాలు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు. దళారుల ప్రమేయం లేకుండా చూడాలి" అని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ "రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. రైతుల శ్రమకు తగిన గౌరవం దక్కడం కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది. 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు.కొనుగోలు కేంద్రాల పనితీరును పరిశీలించిన ప్రభుత్వ విప్ వీరేశం గారు రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. నిల్వ సామర్థ్యం పెంచడం, రవాణా సౌకర్యం కల్పించడం, తక్షణ తూకం వేయడం వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమాల్లో, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ అధికారులు, స్థానిక సర్పంచులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పొదుపు బాటలో ప్రజా ప్రభుత్వం




.వృథా ఖర్చుల తగ్గింపుపై సీఎం రేవంత్ రెడ్డి గారు ఫోకస్.
.ప్రజాధన వినియోగంలో పొదుపు చర్యలకు సిద్ధం.
.కాన్వాయ్‌లు, ప్రభుత్వ ఖర్చుల కుదింపు
.ఈవీలు, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ప్రోత్సాహానికి చర్యలు..
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం నుండి వరంగల్ ప్రధాన రహదారి రోడ్డుకు 3కోట్లు....

## పాలకవర్గం లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యం

## మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కృషి

## రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్తు స్థంబాలు త్వరలో తొలగింపు ,





బోడుప్పల్--చిలుకానగర్ రోడ్డు, బంగారు మైసమ్మ దేవాలయం నుండి చెంగిచెర్ల రోడ్లు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి.... మంజూరుకు సహకరించిన గౌ"ముఖ్యమంత్రి,మేడ్చల్ ఇంచార్జ్ మంత్రి,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ లకు ధన్యవాధాలు... బోడుప్పల్ నగర అభివృద్ధిలో కీలకంగా భావిస్తున్న ప్రధాన రహదారుల విస్తరణ,అభివృద్ధి పనులకు కొత్త ఊపు వచ్చింది.నగరాభివృద్ధికి కోసం పని చేస్తున్న తోటకూర అజయ్ యాదవ్ కృషి ఫలించింది.అంబేద్కర్ విగ్రహం నుండి--వరంగల్ ప్రధాన రహదారి పనులకు 3 కోట్ల నిధులు మంజూరై టెండర్లకు సిద్ధంగా ఉందని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ గారు తెలిపారు.ఎన్నో సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం నుండి వరంగల్ ప్రధాన రహదారి వరకు ఉన్న రోడ్డు సమస్య పరిష్కార దశకు చేరుకుంది. అదే విధంగా బోడుప్పల్--చిలుకానగర్ రోడ్డు, బంగారు మైసమ్మ దేవాలయం నుండి చెంగిచెర్ల వరకు ఉన్న ప్రధాన రహదారి పనులు కూడా త్వరలో పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి.

ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబును బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ గారు, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి గారు,సర్కిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పక్కీర్ హరినాథ్ రెడ్డిలతో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.బోడుప్పల్ నగరాభివృద్ధికి సహకరించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ"ఎనుముల రేవంత్ రెడ్డి గారికి,ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రహదారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వరంగల్ ప్రధాన రహదారి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఉన్న రహదారి ప్రాంత ప్రజలకు నిత్య సమస్యగా మారిందని, ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని కీలక పనులు పూర్తయ్యాయని, మిగిలిన విద్యుత్ స్థంబాల ఏర్పాటు పనులు కూడా త్వరలో పూర్తయ్యే అవకాశముందని తెలిపారు. పనులు పూర్తయిన వెంటనే రహదారి పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వచ్చి వేలాది మంది ప్రజలకు ఊరట కలిగించనుందని చెప్పారు. అలాగే బోడుప్పల్ నుండి చిలుకానగర్ వరకు, బంగారు మైసమ్మ దేవాలయం నుండి చెంగిచెర్ల వరకు వెళ్లే ప్రధాన రహదారులు అభివృద్ధి చెందడంతో పరిసర కాలనీల ప్రజలకు రాకపోకలు సులభతరం కానున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

పాలకవర్గం లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు ముందుండి పని చేస్తానని, ప్రాంత అభివృద్ధే తన లక్ష్యమని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ స్పష్టం చేశారు.



ఈరోజు రాష్ట్ర సచివాలయంలో గౌరవ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో చేనేత సహకార సంఘాల ప్రతినిధులు కలిసి రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలపై ఉన్న సుమారు రూ.35 కోట్ల క్యాష్ క్రెడిట్ బకాయిల మాఫీపై వినతిపత్రం అందజేశారు.

మంత్రి గారు సమస్యను సానుకూలంగా స్వీకరించి, గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమరి శ్రీనివాస్ గారు సహా చేనేత సహకార సంఘాల నాయకులు పాల్గొన్నారు.



నల్లగొండ నియోజకవర్గం తిప్పర్తి మండలం ఉమ్మడి రాజపేటకు రెండు పర్యాయాలు ఎంపీటీసీగా,జొన్నగడ్డలగూడెం సర్పంచ్‌గా ప్రజలకు సేవలందించి,రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి ముఖ్య అనుచరుడిగా ఉన్న శ్రీ నామిరెడ్డి వెంకట్రామిరెడ్డి గారి అకాల మరణం తీవ్ర విచారకరం..

ఈరోజు జొన్నలగడ్డలగూడెంలో జరిగిన వెంకట్రామిరెడ్డి గారి అంత్యక్రియల్లో మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు పాల్గొని,వారి పార్థివ దేహానికి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ధైర్యం చెప్పారు..ఈ కష్టసమయంలో వెంకట్రామిరెడ్డి గారి కుటుంబానికి ప్రభుత్వం మరియు పార్టీ పరంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని మంత్రి గారు భరోసా ఇచ్చారు..



# 3 గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశంగారు


**చివరి గింజ వరకు ధాన్యం కొంటాం: రైతులకు భరోసా ఇచ్చిన ప్రభుత్వ విప్**

నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం తాటికల్, మంగళ్ పల్లి మరియు కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తరలింపు పరిస్థితులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే గారు





క్షుణ్ణంగా పరిశీలించారు. కేంద్రాల వద్ద ఉన్న రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే గారి భరోసా: "రైతులు ఎవరూ అధైర్యపడవద్దు. ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తుంది. ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తోంది. 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నాం" అని స్పష్టం చేశారు.ప్రతిపక్షాలపై విమర్శ: "కొన్ని ప్రతిపక్ష పార్టీలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో జూన్ నెల వరకు కూడా ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా నిర్వహించలేదు. కానీ మా ప్రభుత్వం రైతు పక్షాన నిలబడి పనిచేస్తోంది" అని అన్నారు.కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు హెచ్చరిక: "రైతుల వద్ద నుంచి ఎవరూ డబ్బులు తీసుకోవద్దు. దళారుల ప్రమేయం ఉండకూడదు. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే నా దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకురావాలి" అని సూచించారు.ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల సమ్మేళనాన్ని విజయవంతం చేయండి:డాక్టర్ పిడమర్తి రవి


జూన్ 21 ఇంద్ర పార్క్ లో చేపట్టబోయే తెలంగాణ మద్యమకారుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పీడమర్తి రవి అన్నారు. ఉద్యమకారుల సన్న హక సమావేశం లో భాగంగా ఈరోజు హైదరాబాద్ రామంతపూర్ లో తెలంగాణ ఉద్యమకారులతో సమావేశమయ్యారు వంశ రాజుల సంఘం నాయకులతో ఆనాటి తెలంగాణ ఉద్యమ ఆలోచనలు తెలంగాణ ఉద్యమంలో అనేక రూపాలను నెమరు వేసుకొని తెలంగాణ ఉద్యమకారులకు రావాల్సిన ఫలాల గురించి జూన్ 21న నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనానికి వేలాదిగా తరలిరావాలని








అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిటికెలా కృష్ణయ్య నియామకం. తెలంగాణ ఉద్యమకారుల సనం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిటికెల కృష్ణయ్య గారిని నియమిస్తుంది నియమక పత్రం అందజేసిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి గారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు నిమ్మల వీరన్న, దీూఖీ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, ఇతర తెలంగాణ ఉద్యమకారులు మరియు వంశరాజుల నాయకులు పాల్గొన్నారు



ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)ూ.×.= ,బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం అంశాలపైూా×జజ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,ూజజ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్,ూా×జజ సెక్రటరీ సచిన్ సావంత్ ఆధ్వర్యంలో జరిగిన జూమ్ మీటింగ్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు..కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం నల్లగొండ,భువనగిరి లోక్‌సభ నియోజకవర్గాల్లో చేపట్టే ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై పార్టీ శ్రేణులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని సమావేశం తీర్మానించింది..క్షేత్రస్థాయిలో బీఎల్ఓలు ప్రతి ఇంటికి వెళ్లి సరిగ్గా పరిశీలించకుండా,కార్యాలయాల్లో కూర్చుని అకారణంగా ఓట్లు తొలగించకుండా బూత్ స్థాయి కమిటీలు నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సూచించారు..ఒకవేళ అధికారులు ఉద్దేశపూర్వకంగా ఓట్లను తొలగిస్తే,కలెక్టర్ నుండి ఎన్నికల కమిషన్ వరకు ఫిర్యాదులు చేసేందుకు నియోజకవర్గాల వారీగా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ సానుభూతిపరులు,సాధారణ ప్రజల ఓట్లు రద్దు కాకుండా ప్రతి వారం సమీక్షలు నిర్వహించాలని పిలుపునిచ్చారు..ఇదే సమావేశంలో,గత 20,30 ఏళ్లుగా పార్టీని నమ్ముకుని సేవ చేసిన సీనియర్ కార్యకర్తలకు,నాయకుకు నామినేటెడ్,కార్పొరేషన్ పదవుల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి కోమటి రెడ్డి గట్టిగా ప్రతిపాదించారు..ఈ ప్రతిపాదనపై ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పూర్తి సానుకూలత వ్యక్తం చేస్తూ,పార్టీ కోసం కష్టపడిన అర్హులైన వారి పేర్ల జాబితాను అందించాల్సిందిగా మంత్రి గారిని కోరారు..మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,సీనియర్ నేత జానారెడ్డి,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లతో కలిసి చర్చించి త్వరలోనే ఈ జాబితాను అందజేస్తామని మంత్రి కోమటి రెడ్డి తెలిపారు..ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని,ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి అన్యాయం జరిగినా పార్టీ పరంగా గట్టిగా పోరాడుతామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు..




# ప్రజాభవన్‌లో ఘనంగా స్త్రీనిధి వార్షిక కార్యాచరణ ప్రణాళిక అమలు కార్యక్రమం

## మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి బలమైన వేదిక -- మంత్రి సీతక్క




హైదరాబాద్:

ప్రజాభవన్‌లో స్త్రీనిధి వార్షిక కార్యాచరణ ప్రణాళిక (అన్నువల్ యాక్షన్ ప్లాన్ అమలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ దాన కిషోర్, పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్, స్త్రీనిధి ఎండీ విద్యాసాగర్ రెడ్డి, డిప్యూటీ ఎండీ శ్రీనాథ్, స్త్రీనిధి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్త్రీనిధి ఉద్యోగులంతా కలిసి స్త్రీనిధి స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ ను ఏర్పాటు చేసుకోగా, మంత్రి సీతక్క అభినందించారు. సంఘం ఉద్యోగులను ఐక్యం చేయడమే కాకుండా, హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగులు తమ ప్రయోజనాలతోపాటు లక్షలాది మహిళల ఆర్థిక సంక్షేమాన్ని కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "రాజ్యాంగం హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిర్దేశించింది. స్త్రీనిధి సంస్థ మన ఇల్లు లాంటిది. సంస్థను కాపాడుకుంటేనే ఉద్యోగుల హక్కులు, భవిష్యత్తు సురక్షితంగా ఉంటాయి" అన్నారు. 2011లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన స్త్రీనిధి, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మరింత బలోపేతం అవుతోందన్నారు. మైక్రో ఫైనాన్స్ సంస్థలు, అధిక వడ్డీ వ్యాపారుల బారిన పడుతున్న మహిళలను ఆదుకోవడానికే స్త్రీనిధి ఏర్పాటు చేశామని




తెలిపారు. ఇప్పటివరకు స్త్రీనిధి ద్వారా 32 లక్షల మందికి పైగా మహిళలకు రూ. 24 వేల కోట్ల రుణాలు అందించడం గొప్ప విజయమని మంత్రి పేర్కొన్నారు. స్త్రీనిధి అసలు సిసలు మాహిళా బ్యాంక్ అని కొనియాడారు. తెలంగాణ మహిళలకు స్త్రీనిధి ఒక నమ్మకమైన బ్యాంక్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను ఇతర రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నాయని చెప్పారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం. ఆ దిశగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాం. మహిళల అభివృద్ధే తెలంగాణ అభివృద్ధి అనే నమ్మకంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అని మంత్రి తెలిపారు. దేశ జీడీపీలో మహిళల భాగస్వామ్యం ప్రస్తుతం 18 శాతానికే పరిమితమైందని, అభివృద్ధి చెందిన దేశాల్లో అది 40 శాతానికి చేరుకుందని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ మహిళలు కూడా ఆ స్థాయికి ఎదగాలని, అందుకోసం ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందన్నారు. చిన్న వ్యాపారాలు, స్వయం ఉపాధి అవకాశాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, ముఖ్యంగా గ్రామీణ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తూ వారి జీవనోపాధిని మెరుగుపరుస్తున్నామని తెలిపారు. స్త్రీనిధి సంస్థపై కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం పనిచేస్తున్న సంస్థ ప్రతిష్టను దెబ్బతీయడానికి కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. అలాంటి ఆరోపణలపై వాస్తవాలను ఉద్యోగులు స్పష్టం చేయాలన్నారు. గత ప్రభుత్వంలో 16 మంది ఉద్యోగులను తొలగించారని, ఇప్పుడు అదే వ్యక్తులు తప్పుడు ఆరోపణలతో సంస్థను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. అలాంటి అసత్య ప్రచారాన్ని ఉద్యోగులంతా కలిసి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. "మాది ఉద్యోగ అనుకూల ప్రభుత్వం. స్త్రీనిధిలో ఒక్కరిని కూడా తొలగించలేదు. ఇప్పటికే పదోన్నతులు, బదిలీలు పూర్తి చేశాం. సెర్ప్‌లో వంద శాతం బదిలీలు నిర్వహించాం. స్త్రీనిధిని బలోపేతం చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం తప్ప, ఎవరి ఉద్యోగాలను తొలగించడం కాదు" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. స్త్రీనిధి సంస్థ ఏర్పాటులో, దాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో కృషి చేసిన ఎండీ విద్యాసాగర్ రెడ్డిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. త్వరలో పదవీ విరమణ చేయనున్న విద్యాసాగర్ రెడ్డిని మంత్రి సీతక్క, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. నూతన నాయకత్వంలో స్త్రీనిధి సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. "స్త్రీనిధి మహిళల కోసం, మహిళల ఆధ్వర్యంలో నడిచే సంస్థ. దీనిని కాపాడుకుంటూ మహిళల ఆర్థిక అభివృద్ధికి మరింత బలోపేతం చేయాలి" అని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.





సూర్యాపేట పట్టణంలోని 37వ వార్డు గౌడ్స్ బజార్ లో జిల్లా కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం గారి తల్లిగారైన కీ.శే. ఆలేటి బిక్షమమ్మ గారి పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ గారు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది గారువారి వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యండి అంజద్ అలి, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, చిలుముల సునీల్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పడిదల రవి, నారాయణ ప్రవీణ్ రెడ్డి, చెంచల నిఖిల్, శ్రీ హర్ష చౌదరి, రాజా బాబు, సముద్రాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





నకిరేకల్ పట్టణానికి చెందిన రాపోలు ధనలక్ష్మి గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ప్రజాగాయిని వేముల పుష్పక్క వారితో డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత బంధువులు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు..



గౌరవ భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు
రేపు 17-05-2026 ( ఆదివారం )
మధ్యాహ్నం 01:00ల నుండి 5:00ల వరకు పెద్ద అంబర్పేట్ క్యాంప్ ఆఫీస్ లో అందుబాటులో ఉంటారు

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్..

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కొత్త పాత తేడా లేకుండా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన గెల్లు చంద్రశేఖర్ ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు మండలంలోని అన్ని గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులను సమన్వయం చేసుకోని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం సూచనలు పాటిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మండలంలో పార్టీ బలోపేతానికి పనిచేయాలని మంత్రి సూచించారు. గతంలో పనిచేసిన నాయకులతో పాటు కార్యకర్తలను విస్మరించకుండా పార్టీ నియమాలను లోబడి పనిచేస్తు వచ్చే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీని విజయతీరాలకు చేర్చాలని మంత్రి సూచించారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# కోహ్లీ ఆల్‌టైమ్ గ్రేట్ ప్లేయర్: కృనాల్ పాండ్యా

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీపై ఆ జట్టు ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా ప్రశంసల జల్లు కురిపించాడు. విరాట్ కోహ్లీ ఆల్‌టైమ్ గ్రేట్ ప్లేయర్ అని కొనియాడాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ 2 వికెట్లతో స్టన్నింగ్ విక్టరీ అందుకుంది. కృనాల్ పాండ్యా(46 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 73) అద్భుతమైన హాఫ్ సెంచరీతో ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. 39 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ ఆర్‌సీబీని కృనాల్ ఆదుకున్నాడు. ఈ మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న కృనాల్ పాండ్యా గతేడాది కూడా ఈ తరహా మ్యాచ్ ఒకటి ఆడినట్లు గుర్తు చేసుకున్నాడు. అయితే ఆ మ్యాచ్‌లో తనకు అండగా విరాట్ కోహ్లీ ఉన్నాడని గుర్తు చేసుకున్నాడు. టీమిండియాకు ఆడటమే తన లక్ష్యమని, అందుకోసం తీవ్రంగా కష్టపడుతున్నానని చెప్పుకొచ్చాడు.' గతేడాది కూడా మాకు ఇలాంటి పరిస్థితే ఎదురైంది. అప్పుడు మేం 25 పరుగులకే 3 వికెట్లు కోల్పోయాం. అప్పుడు కూడా నేనే బ్యాటింగ్‌కు వచ్చాను. కానీ ఆ మ్యాచ్‌లో నా ముందు ఒక '+ూాూ' నిలబడి ఉన్నాడు. అతని పేరే విరాట్ కోహ్లీ. విరాట్ కోహ్లీ మరో ఎండ్‌లో ఉన్నప్పుడు పనులు చాలా సులువు అవుతాయి. అతను మైదానంలోకి తీసుకువచ్చే ఆరా, శక్తి మరేదానితోనూ సరితూగవు. ఈ మ్యాచ్‌లో నేను కండరాల నొప్పులతో బాధపడ్డాను. ఆ నొప్పులు కాలి పిక్కల దగ్గర మొదలై తొడ కండరాలు, గ్లూట్స్ వరకు వ్యాపించాయి. నా రెండు కాళ్లు తిమ్మిర్లు పట్టేశాయి. కానీ నేను మాత్రం ఏది ఏమైనా.. మైదానం వీడకూడదని అనుకున్నాను. ఆ నొప్పిని భరిస్తూనే నా జట్టు కోసం పోరాడాలని, నా వంతు సహకారం అందించాలని నిశ్చయించుకున్నా. నేను గతంలోనే చెప్పాను. నాకు ఆరేడేళ్ల వయసున్నప్పటి నుంచే దేశం కోసం ఆడాలనేది నా మొదటి కల. అందులో ఎలాంటి మార్పు లేదు. నా 100 శాతం లక్ష్యం మళ్లీ భారత్ తరపున ఆడటమే. వచ్చే ఏడాది 2027 ప్రపంచకప్ రాబోతోంది. కాబట్టి నా ప్రయత్నం నేను చేస్తాను.'అని కృనాల్ పాండ్యా చెప్పుకొచ్చాడు.







# ఒత్తిడి మా వరుస ఓటములకు కారణం

## పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్

సొంత ప్రతిభను నమ్మకపోవడం, ఒత్తిడిని అధిగమించకపోవడం తమ వరుస ఓటములకు కారణమని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో ధర్మశాల వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. ఐపీఎల్ వంటి టోర్నీల్లో ఓటములు సహజమని, కానీ ఎంత త్వరగా పుంజుకుంటామనేదే ముఖ్యమని శ్రేయస్ అయ్యర్ అన్నాడు. టాస్ సందర్భంగా మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. ధర్మశాల పిచ్ ఎలా ఉంటుందో ఆడే వరకు తెలియదన్నాడు. 'నిజాయితీగా చెప్పాలంటే.. ఈ వికెట్ మీద ఆడితే తప్ప ఇది ఎలా స్పందిస్తుందో నాకు తెలియదు. కాబట్టి ఏ పరిస్థితి ఎదురైనా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడం ముఖ్యం. వ్యక్తిగతంగా.. పాయింట్స్ టేబుల్ గురించి ఎక్కువగా ఆలోచించాల్సిన అవసరం లేదు. ఈ సీజన్ అంతా మనం పాటిస్తున్న చిన్న చిన్న విషయాలపై దృష్టి పెట్టాలి. మనపై మనకు నమ్మకం ఉండాలి. ప్రతీ ఆటగాడు మ్యాచ్‌లు గెలిపించే బాధ్యతను తీసుకోవాలి. గత రెండు మ్యాచ్‌ల్లో మా జట్టులో లోపించింది ఏంటంటే.. సొంత ప్రతిభను నమ్మకపోవడం, ఒత్తిడిని అధిగమించలేకపోవడం. ఈ టోర్నీలో ఎత్తుపల్లాలు సహజం. కానీ మనం ఎంత త్వరగా పుంజుకుని అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తామన్నదే ముఖ్యం. లాకీ ఫెర్గూసన్‌కు చిన్న గాయం కావడంతో అతని స్థానంలో బెన్ ద్వార్షుయిస్ జట్టులోకి వచ్చాడు.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు. టాస్ గెలిచిన అక్షర్ పటేల్.. బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ కండిషన్స్ గురించి తెలుసుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. మాకు ప్రస్తుతం కలిసి వస్తున్న ఏకైక విషయం టాస్ గెలవడం. 12 మ్యాచ్‌ల్లో 9 సార్లు టాస్ గెలిచాం. ప్రస్తుతం మా పరిస్థితి చాలా క్లిష్టంగా మారింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో కీలక సమయాల్లో మేం వెనుకంజలో నిలిచాం. అలాగని మేం మరీ దారుణమైన క్రికెట్ ఆడలేదు. ప్లే ఆఫ్స్ చేరడానికి మాకు అవకాశాలు ఉన్నాయి. కానీ మేం దాని గురించి ఆలోచించడం లేదు. మా ఆటను మేం ఆడాలనుకుంటున్నాం. ఇతరులపై ఆధారపడకుండా.. మాదైన శైలిలో క్రికెట్ ఆడాలనుకుంటున్నాం. ఫలితం ఏదైనా సరే ఒక జట్టుగా స్వీకరిస్తాం. గెలిచినప్పుడు మేం ఎంజాయ్ చేస్తం.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక



# సినిమా

CINEMA



# కురుప్ప విడుదలకు ముందే ఇబ్బందులు

తమిళ స్టార్ హీరో సూర్య నటించిన తాజా చిత్రం కరుప్పు విడుదలకు ముందే అనూహ్య ఇబ్బందుల్లో చిక్కుకుంది. దర్శకుడు ఆర్జే బాలాజి తెరకెక్కించిన ఈ సినిమాను తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదల చేయాలని ప్లాన్ చేశారు. త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం మే 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సి ఉండగా.. చివరి నిమిషంలో షోలు రద్దు కావడంతో అభిమానులు నిరాశ చెందుతున్నారు. షెడ్యూల్ ప్రకారం గురువారం ఉదయం నుంచే థియేటర్లలో షోలు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ విడుదలకు ముందు ఆర్థికపరమైన చిక్కులు తలెత్తడంతో మార్నింగ్ షోలు నిలిచిపోయినట్లు సమాచారం. తమిళనాడులో ప్రత్యేక షోలకు అనుమతులు వచ్చినప్పటికీ, అవి కూడా రద్దు కావడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్న విజయ్ ప్రభుత్వం ఉదయం 9 గంటల స్పెషల్ షోలకు పర్మిషన్ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత కూడా ఒక్క షో పడకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. బుక్‌మైషోలో ఉదయం ఆటలకు సంబంధించిన బుకింగ్స్ కనిపించకపోవడంతో పాటు, తెలుగు రాష్ట్రాల్లో కూడా పలు థియేటర్లలో మార్నింగ్ షోలు క్యాన్సిల్ అయ్యాయి. మ్యాట్నీ షోల బుకింగ్స్ కూడా రద్దు చేసినట్లు సమాచారం. ఓవర్సీస్‌లో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. అమెరికాలో ప్రీమియర్ షోలు నిలిపివేయడంతో పాటు, వీకెండ్ బుకింగ్స్‌పై కూడా అనిశ్చితి నెలకొంది. దీంతో సినిమా రిలీజ్‌పై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ పరిణామాలపై నిర్మాత ఎస్ఆర్ ప్రభు సోషల్ మీడియాలో స్పందించారు. 'అనివార్య కారణాల వల్ల ఉదయం 9 గంటల ప్రదర్శనలు రద్దు చేయబడ్డాయి. అందరికీ మా హృదయపూర్వక క్షమాపణలు' అంటూ ట్వీట్ చేశారు. అయితే తదుపరి షోలు ఎప్పుడు ప్రారంభమవుతాయన్న విషయంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ సినిమాకు సంబంధించి నిర్మాతల పాత బకాయిలే ప్రస్తుతం సమస్యలకు కారణమయ్యాయని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

# మైసా కోసం రష్మిక ప్రత్యేక ట్రైనింగ్

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆమె నటిస్తున్న యాక్షన్ డ్రామా 'మైసా'పై ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కేరళ షెడ్యూల్ పూర్తి చేసిన రష్మిక.. అక్కడి అనుభవాలను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. కొచ్చిలో జరిగిన షూటింగ్ గురించి రష్మిక చేసిన పోస్టులు ఇప్పుడు నెటింట చర్చనీయాంశంగా మారాయి. ప్రకృతి అందాలు, అడవులు, జలపాతాలు, ఎత్తైన కొండలు, వర్షాల మధ్య సాగిన షూటింగ్ తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని ఆమె వెల్లడించారు. ప్రత్యేకంగా ఎత్తైన ప్రదేశాలంటే తనకు భయం ఉన్నప్పటికీ.. 'మైసా' సినిమాలో యాక్షన్ సన్నివేశాల కోసం ఆ భయాన్ని ఎదుర్కొంటూ స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నానని రష్మిక తెలిపారు. షూటింగ్ సమయంలో అడవుల్లో ట్రెక్కింగ్, ఔట్‌డోర్ యాక్షన్ ఎపిసోడ్స్, భారీ వర్షాల మధ్య చిత్రీకరణ చాలా కష్టంగా సాగిందని చెప్పారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీన్ల కోసం శారీరకంగా చాలానే శ్రమపడాల్సి వచ్చిందని రష్మిక వెల్లడించారు. మోకాళ్లు, కాళ్లకు టేపింగ్ వేసుకుని కూడా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నానని తెలిపారు. తనతో పనిచేస్తున్న యూనిట్ సభ్యులు కూడా జాగ్రత్తగా ఉండాలని తరచూ చెప్పేదాన్నని గుర్తు చేసుకున్నారు. అయితే ఈ కష్టాల మధ్య కేరళలో ఫేమస్ అయిన 'పాళమ్ పూరీ'ని మాత్రం బాగా ఎంజాయ్ చేశానంటూ సరదాగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది. అలాగే బాల్కనీలో నిలబడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న కొన్ని ఫొటోలను కూడా రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆ ఫొటోల్లో ఆమె చాలా నేచురల్‌గా కనిపించడంతో అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక 'మైసా' సినిమా విషయానికి వస్తే.. దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రష్మిక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా కోసం రష్మిక ఇప్పటికే థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక యాక్షన్ ట్రైనింగ్ కూడా తీసుకున్నట్లు తెలిసింది. తాజాగా కేరళలో జరిగిన షెడ్యూల్‌లో కీలకమైన స్టంట్స్‌ను చిత్రీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ పూర్తైన సందర్భంగా యూనిట్ సభ్యులతో కలిసి తీసుకున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన రష్మిక.. 'ఇంత కష్టపడి పనిచేసిన నా టీమ్‌కు థ్యాంక్యూ.. త్వరలో మళ్లీ సెట్స్‌లో కలుద్దాం' అంటూ ఎమోషనల్‌గా స్పందించారు.



# విరోష్ జోడీ..యాడ్‌కు విశేష స్పందన

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జోడీ మరోసారి సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టించింది. అభిమానులు ప్రేమగా 'విరోష్' అని పిలుచుకునే ఈ జంట తాజాగా కలిసి చేసిన ఎయిర్‌బీఎన్‌బీ కపుల్ యాడ్ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో రికార్డు స్థాయిలో స్పందన అందుకుంటోంది. ఈ యాడ్ పోస్టుకు ఇప్పటికే 9.1 మిలియన్లకు పైగా లైక్స్ రావడం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక లైక్స్ సాధించిన యాడ్ పోస్టుల్లో ఇది రెండో స్థానంలో నిలిచినట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఆసక్తికర విషయం ఏమిటంటే.. మొదటి స్థానంలో కూడా విజయ్-రష్మిక జంటే ఉండటం అభిమానులను మరింత ఆనందం కలిగిస్తుంది. గతంలో ఈ జంట కలిసి చేసిన మాన్యవార్ వెడ్డింగ్ క్యాంపెయిన్ యాడ్ సోషల్ మీడియాలో భారీ రికార్డులు సృష్టించింది. ఆ యాడ్ పోస్టుకు 11.5 మిలియన్లకు పైగా లైక్స్ రావడంతో పాటు 100 మిలియన్లకు పైగా వ్యూస్ దక్కాయి. అప్పట్లో అది సోషల్ మీడియాలో పెద్ద సంచలనంగా మారింది. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజాలు లియోనల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో కలిసి చేసిన లూయిస్ విట్టన్ యాడ్ పోస్టులతో పోలిస్తే.. విజయ్-రష్మిక యాడ్స్‌కు ఎక్కువ రెస్పాన్స్ రావడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ స్థాయి స్పందన రావడానికి ప్రధాన కారణం వీరిద్దరికీ ఉన్న భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ అని సినీ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్ దేవరకొండ ప్రస్తుతం దర్శకుడు రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న 'రౌడీ జనార్దన్' చిత్రంలో నటిస్తున్నారు. అలాగే దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ రూపొందిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి'లో రష్మిక మందన్నతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. ఇప్పటికే ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434